
www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 25 జూన్ 2023

5



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



డ్రెయిన్ సమస్యను చెబుతున్న వృద్ధుడు

ప్రజాశక్తి-మండపేట

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అన్నారు. శనివారం పట్టణంలోని 29వ వార్డులో ఆమె పారిశుధ్య పనులను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణపై ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పర్యటనలో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, వైస్ ఛైర్‌పర్సన్ పిల్లి గణేశ్వరరావు, టౌన్ కన్వీనర్ ఎం.బాపిరాజు, కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, మొండి మురళి,శానిటరీ ఇన్స్పెక్టర్ లావణ్య,అసిస్టెంట్ ఇంజనీర్ పవన్, పాల్గొన్నారు.

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం

- రాజోలు నియోజకవర్గంలో 3000 వేల ఎకరాల్లో సాగు అంచనా
- ఎరువులు, విత్తనాలు సిద్ధం చేస్తున్న అధికారులు
- నారుమడులకు దున్నుతున్న రైతులు



పొలంలో ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న కూలీ

ప్రజాశక్తి-రాజోలు

తొలకరి పలకరింపుతో రైతులు వడివడిగా ఖరీఫ్ పనుల వైపు అడుగులు వేస్తున్నారు. రుతుపవనాల ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఓ మోస్తరు వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు నారుమడులు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే వ్యవసాయశాఖ ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించేందుకు సమాయత్తమైంది.

వానాకాలం సాగుకు రైతులు సిద్ధం అవుతున్నారు. వేసవి దుక్కులపై దష్టి పెట్టారు. రైతులు ఏ పంటలు సాగు చేస్తారు ఎంత మేర విత్తనాలు, ఎరువులు అవసరమవుతాయి తదితర అంశాలతో వ్యవ సాయ శాఖ అధికారులు వానాకాలం సాగు ప్రణాళికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ వానాకాలంలో రాజోలు నియోజకవర్గం లోని రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, మామిడికుదురు మండలాలలో వరి పంట సుమారు 3వేల ఎకరాలలో సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. రైతులు వరి సాగుకే రైతులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.

600 మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం

వానాకాలం పంటలకు వసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ అధికారులు అంచనాలు తయారు చేశారు. ఇందులో సింహభాగం యూరియానే కావడం గమనార్హం. యూ రియా 220 మెట్రిక్ టన్నులు, డిఎపి 30, పొటాష్90, సూపర్ 100, కాంప్లెక్స్ ఎరువులు 159 మెట్రిక్ టన్నులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు వాటిని సిద్ధం చేయాలని సంబంధిత సంస్థలను వ్యవసాయ శాఖ అధికారులు ఆదేశించారు.

నిరాశ పరిచిన గత వానాకాలం

గత ఏడాది వర్షాలు సకాలంలో కురిసినా, అనేక కారణాలు వానాకాలం పంటల దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపి రైతులను నిరాశ పరిచాయి. రుతు పవనాలు ప్రవేశించిన వెంటనే వర్షాలు కురిశాయి. సాగునీరు సకాలంలో అందింది. దీంతో ఆశాజనకంగా సాగు జరుగుతుందని రైతులు సంతోష పడ్డారు. రెండు నెలల పాటు అంతా బాగానే ఉన్నా, ఆ తర్వాత అధిక వర్షాలు కురిశాయి. దీంతో తెగుళ్ల తీవ్రమై పంటలు దెబ్బతిన్నాయి. వరి పంట చేతికివచ్చే సమయానికి వర్షం పడటంతో దిగుబడులు దెబ్బతిన్నాయి. నకిలీ విత్తనాలతో నాశనమయ్యామని రైతులు ఆరోపించగా, వాతా వారణంలో మార్పులతో తెగళ్లు ఎక్కువయ్యాయని వ్యవ సాయ శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. ఏది ఏమైనా దిగు బడులపై గణనీయ ప్రభావం పడింది.

సాగుకు సిద్ధమవుతున్న రైతులు

వానాకాలం సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఈ ఏడాది పరిస్థితి మారుతుందని, సకాలంలో వర్షాలు కురుస్తాయని, సాగునీరు పుష్కలంగా లభిస్తుందన్న ఆశా భావంతో రైతులు సాగుకు సిద్ధమవుతున్నారు. జూన్ 1 న కాలువలకు నీరు వదలడం తో సాగునీరు పుష్కలంగా లభి స్తుందని భావిస్తున్నారు. రైతులు విత్తనాలు వేసుకునేందుకు పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. నారుమళ్లకు దమ్ములు ప్రారంభించారు. ప్రతి ఏడాది అకాల వర్షాలు, గిట్టుబాటు ధర రాకపోవడం ఇలాంటి ఎన్నో విపత్కర పరిస్థితులను రైతులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఈ ఏడాదైనా అధిక దిగుబడి, గిట్టుబాటు ధర కలిసిరాకపోతుందా? అనే ఆశతో రైతులు ముందుకు సాగుతున్నారు. ఈఏడాది సాధారణ వర్షపాతం ఉంటుందని వాతావరణ శాఖ చెబుతుండడంతో రైతులు సాగుకు సన్నద్ధమవుతున్నారు.

రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



వచ్చే ఖరీఫ్ పంటల ప్రణాళికకు కసరత్తు పూర్తయింది. వాతావరణం అను కూలించి ఖరీఫ్ ఆశాజనంగా ఉండగలదని ఆశిస్తున్నాం. సాగు విషయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. నేలంతా తడిసిన తర్వాతనే వర్షాలకు అనుకూలంగా విత్తనాలు వేసుకోవాలి. వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు తీసుకోవాలి. విత్తనాలు, ఎరువులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం. ఆర్‌బికెల్లో విత్తనాలు, ఎరువుల సరఫరాకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. కొన్ని కంపెనీలు కూడా కొంతమేర విత్తన సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వ అనుమతితోనే దుకాణాల్లో విక్రయాలు జరుగుతున్నాయి. ఆయా చోట్ల విత్తనాల నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్నాం. విత్తనాలు, ఎరువుల పంపిణీపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశాం.

-ఎస్‌జెడి.రామ్మోహన్ రావు,
వ్యవసాయ సహాయ సంచాలకులు

కౌలు రైతులకు పంట రుణాల ప్రణాళిక

కలెక్టర్ హిమాన్షు శుక్లా



బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలోని కౌలు దారు రైతులకు ఎటువంటి పూచీ కత్తు లేని వ్యవసాయ వత్తి పరమైన పంట రుణాలు కల్పన కోసం ప్రణాళికలు సన్నద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు తహశీల్దార్, బ్యాంకు నోడల్ అధికారులతో కౌలుదారు రైతులకు పంట రుణాల కల్పనపై పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఇప్పటివరకు తీసుకున్న చర్యలు పై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా పైలెట్ ప్రాజెక్టును అమలు చేస్తామన్నారు. ఇప్పటివరకు కౌలుదారు రైతులకు వ్యక్తిగత పంట రుణాలు కల్పనకై అయినవిల్లి మండలం పోతుకుర్రు గ్రామంలో 50 మంది రైతులు ఉండగా ఇప్పటివరకు 32 మంది రైతులను గుర్తించామన్నారు. పి గన్నవరం మండలం ఉడిముడి గ్రామంలో 70 మందికి ఇప్పటివరకు 60 మందిని, అంబాజీపేట మండలం గంగలకుర్రులో 50 మందికి 35 మందిని, మల్కిపురం మండలం లక్కవరంలో 40 మందికి 26 మందిని, కొత్తపేట మండలం అవిడి లో 80 మందికి 65 మందిని, రావులపాలెం మండలం రావులపాడు లో 80 మందికి 55 మందిని, ముమ్మిడివరం మండలం చిన్నకొత్తలంకలో 40 మందికి 20 మందిని, అల్లవరం మండలం కోడూరుపాడు లో 40 మందికి 33 మందిని, రాజోలు మండలం చింతపల్లి లో 40 మందికి 35 మందిని, మామిడి కుదురు మండలం గెద్దాడ లో 50 మందికి 42 మంది కౌలు రైతులను ఇప్పటి వరకు గుర్తించామన్నారు. వీరికి పొలం విస్తీర్ణం ఆధారంగా ఎటువంటి పూచికత్తు లేని రుణాలు కల్పనకై రూ.1,40,58,100 లతో ప్రతిపాదించామన్నారు. ఈ పైలెట్ ప్రాజెక్టులో తహశీల్దార్లు నిజమైన కౌలుదారు రైతులకు పంట రుణ అర్హత కార్డులు అందించాలని ఆదేశించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఇఒ ఆర్‌వి. నరసింహా రావు మాట్లాడుతూ ఈ పైలెట్ ప్రాజెక్టు వివిధ విధానాలపై ముందుగా కౌలు రైతులకు అవగాహన పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, సహాయ సంచాలకులు కె.నాగేశ్వరరావు, వెంకట నారాయణ బ్యాంకు నోడల్ అధికారులు తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ యాప్‌లను ప్రతి రోజూ ఉపయోగించాలి

జిల్లా వైద్యాధికారి దుర్గారావు దొర



పేరూరులో తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా వైద్యాధికారి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ప్రభుత్వ యాప్ లను ప్రతిరోజూ తప్పని సరిగా ఉపయోగించాలని ఎఎన్‌ఎమ్, ఎమ్ఎల్ హెచ్‌పి, ఆశాలను జిల్లా వైద్యాధికారి డాక్టర్ దుర్గారావు దొర ఆదేశించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పేరూరు-4, రోళ్లపాలెం, చిందాడగారువు సచివాలాయ పరిధిలోగల హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లలో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణుల నమోదు, రక్తహీనత, కంటివెలుగు, ఇతర రిజిస్టర్ లను జిల్లా వైద్యాధికారి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లా వైద్యాదికారి వెంట స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ శాంతిలక్ష్మి , ఆరోగ్య విస్తరణాధికారి రామకష్ణమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పురస్కారగ్రహీతతో బిబిఆర్ సంస్థ యాజమాన్యం

విద్యార్థులకు పురస్కారాల అందజేత

ప్రజాశక్తి-ఆలమూరు


సందిపూడి జెడ్పి హైస్కూల్ నందు బిబిఆర్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పురస్కారాలకు అందజేసింది. హెచ్ఎం జనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగిన సభకు బిబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బండారు శివరామకృష్ణ కుటుంబంతో హాజరయ్యారు. అన్ని తరగతుల నుంచి ప్రథమ, ద్వితీయ బహుమతుల కోసం ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేశారు. ఇందులో టెన్త్ తరగతి ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన వారికి తర్వాత రెండు ఏళ్ల చదువుకై రూ.10వేలు, రూ.6 వేలు విజేతలకు అందజేశారు.

మండల ఇంజినీర్ మురళికి పలువురి అభినందన

ప్రజాశక్తి-ఆలమూరు

మండల ఇంజినీరింగ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మురళిని పలువురు ప్రతినిధులు, నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలసి సన్మానించి, అభినందిచారు. ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అభినందించిన వారిలో పెదపళ్ల సొసైటీ అధ్యక్షులు నెక్కంటి బుజ్జి, వైసిపి గ్రామ అధ్యక్షులు గొడితి వెంకన్న, తదితరులు ఉన్నారు.

కార్టూ'నిజం'



ఏమిటో.. ఈ వింతలు.. బటన్ నొక్కినా డబ్బులు పడ్డం లేదు.. స్విచ్ వేయకుండానే షాక్‌లు..!!

మసకపల్లిలో రూ.15లక్షలతో తాగునీటి పనులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

మసకపల్లి గ్రామంలో రూ.15లక్షలతో రక్షిత మంచినీటి పనులు చేపడుతున్నట్లు మంత్రి వేణు తెలిపారు. కె గంగవరం మండలం మసకపల్లి గ్రామం లో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని రోడ్లు పాడైపోయాయని, మంచినీటి సమస్య అధికంగా ఉందని, డ్రైనేజీ లు లేక ఇక్కట్లకు గురవుతున్నామని సమస్యలు పరిష్కరించాలని మహిళలు విన్నవించుకున్నారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి వేణు పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పండు గోవిందరాజు, కె.గంగవరం మండల ఎంపిపి పంపన నాగమణి, ఎంపిడిఒ శ్రీనివాసరావు, తహశీల్దార్ వైద్యనాథ శర్మ, సర్పంచి పిల్లి అన్నపూర్ణ కల్యాణ్, ఎంపిటిసి సభ్యురాలు కొండేపూడి గంగాభవాని, జెడ్‌పిటిసి సభ్యురాలు ఓబులేని శ్రీ వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది, వాలంట్రీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



'గడప..గడపకూ' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణు

హోమియో డాక్టర్ నియామకం

ప్రజాశక్తి-రామచంద్రపురం

గత ఏడాదిగా ద్రాక్షారామ హోమియో ఆసుపత్రిలో వైద్యులు లేక రోగులు ఇక్కట్లకు గురయ్యారు. ఈ నేపథ్యంలో ప్రముఖ న్యాయవాది మాగాపు అమ్మి రాజు కషితో శనివారం హోమియో ఆసుపత్రిలో వైద్యులను నియమించారు. కోరంగి హోమియో వైద్యులు డాక్టర్ విజయ ప్రతిభ ను మెడికల్ ఆఫీసర్ గా ద్రాక్షారామ బదిలీ చేశారు. దీనితో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోనికి వచ్చాయి. విధులలో చేరిన డాక్టర్‌ను న్యాయవాది మాగాపు అమ్మిరాజు స్థానికులు కలిసి అభినందనలు తెలిపారు.

పలుచోట్ల 'జగనన్న సురక్ష'పై అవగాహన

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లా పలుచోట్ల జగనన్న సురక్షపై అవగాహన, కార్యక్రమం శనివారం నిర్వహించారు.

అయినవిల్లి అయినవిల్లి లంక గ్రామంలో శనివారం జగనన్న సురక్ష పథకం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పాల్గొని సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకి పథకంపై అవగాహన కల్పించి సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.**ఆలమూరు** ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం లక్ష్యమని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు అన్నారు. శనివారం ఆయన అధ్యక్షతన ఎంపిడిఒ కె.జాన్‌లింకన్, తహశీల్దార్ ఐపి.శెట్టి ఆధ్వర్యంలో ఎంపిపి కార్యాలయంలో జగనన్న సురక్షపై అన్నిశాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జూలై 3 నుంచి 23 వరకు గ్రామసభలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవాని, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, మండల పరిషత్ ఎఒ రామస్వరూప్ తదితరులు పాల్గొన్నారు. చెముడులంకలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వైసిపి మండల కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో కలసి శనివారం ప్రారంభించారు. ఆకార్యక్రమంలో కార్యదర్శి యు.రేణుక, వార్డు మెంబర్ దొండపాటి చంటి, వైసిపి గ్రామ అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **మండపేట** మారేడుబాకలో జరుగుతున్న జగనన్న సురక్ష సర్వేను మండల అభివృద్ధి అధికారి ఐదం రాజు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, అర్హులైన లబ్ధిదారులు గుర్తింపు వేగవంతం కావాలన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను ఆయన సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజుతో పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సాయి ప్రసాద్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న అయినవిల్లి తహశీల్దార్ నాగ లక్ష్మమ్మ



రోడ్డు పనులు పరిశీలిస్తున్న నాగేశ్వరరావు

సిసి రోడ్డు పనుల పరిశీలన

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరంలో ఎస్‌సి పేటలో మండల నిధులు రూ.8 లక్షల అంచనాతో నిర్మించిన సిసి రోడ్డు పనులను మండల జెఇ నాగేశ్వరరావు శనివారం పరిశీంచారు. గతంలో ఈ రోడ్డుకు రెండు వైపులా డ్రెయిన్ నిర్మాణం చేపట్టారు. రోడ్డు కంటే డ్రెయిన్ ఎత్తుగా ఉండడంతో వర్షపునీరు నిలిచిపోవడం మురుగునీరు పారకపోవడం ఇంటిలోనికి వెళ్లేందుకు కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని 'ప్రజాశక్తి' దినపత్రికలో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. సిసి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జెఇ నాగేశ్వరావు మాట్లాడుతూ స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సూచనల మేరకు రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రోడ్డు పరిశీలనలో వైసీపీ నాయకులు దాసరి లాజర్ తదితరులు ఉన్నారు.



చొప్పెల్లలో జగనన్న పాలవెల్లువ అవగాహన సదస్సు

పాడిరైతుల అభివృద్ధికే 'జగనన్న పాల వెల్లువ'

ప్రజాశక్తి-ఆలమూరు

పాడి రైతుల అభివృద్ధికే జగనన్న పాలవెల్లువ దోహదపడుతుందని పశుసంవర్ధక శాఖ ఎడి ఎల్.అనిత అన్నారు. చొప్పెల్ల, కలవచర్లలలో పథకంపై అవగాహన కల్పించి మహిళా డైరీ సహకార సంఘాల కమిటీని శనివారం ఆమె ప్రారంభించారు. కమిటీలలో సెక్రటరీలుగా చొప్పెల్లకు అనసూరి కష్ణ భవాని, కలవచర్లకు వనుం జ్యోతి మౌనికను నియమించారు. వీరితోపాటు ఒక్కొక్క కమిటీకి 11 మంది సభ్యులను ఎంపిక చేశారు. ఆమె మాట్లాడుతూ పాడి రైతులైన మహిళల ప్రయోజనం కోసం చేపట్టిన సహకార డెయిరీ రంగం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. గ్రామాల్లో పాడి రైతులకు మేలు చేసే సహకార సంస్థ తిరిగి బలోపేతం చేసేందుకు జగనన్న పాలవెల్లువ దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ భాను ప్రసాద్, రూట్ ఇంచార్జ్ కరీమ్ వల్లి, సర్పంచ్ దంగేటి చంద్రకళ, వైసిపి నేతలు దంగేటి బాపనయ్య, కుడిపూడి లోవ సత్యనారాయణ, కార్యదర్శులు శ్యామ్ సుందర్, వి.వేణి, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సిల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

ప్రజాశక్తి -మామిడికుదురు

ఎస్‌సిల సంక్షేమాన్ని, అభివద్ధిని వైసిపి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందనిని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు.కొమరాడలో శనివారం ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలు గా రాష్ట్రంలో ఎస్‌సిలపై దాడులు పెరిగిపోయాయని అన్నారు. జూన్ 27న మంగళగిరి లో జరుగుతున్న ఎస్‌సిల సమావేశానికి రాజోలు నియోజకవర్గం నుంచి 20 వాహనాలలో సుమారు 150 మంది ఎస్‌సి కుల ప్రతినిధులు హాజరుకానున్నారని అన్నారు.కార్యక్రమంలో ఈలి శ్రీనివాస్, వర్ధినీడి బాబ్జి, ఉండ్రు శ్రీరామరావు, దాకే శ్రీరామ్మూర్తి, సాపే కాశీ, కడలి కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతతో భూ రీసర్వే

ప్రజాశక్తి-అమలాపురం

ఎక్కడ భూ వివాదాలకు తావు లేకుండా సమగ్ర భూ రీసర్వేను అత్యంత పారదర్శకత స్పష్టతతో నిర్వహించాలని సర్వే అధికారులను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు- భూరక్ష రీ సర్వే రెండో దశలో పురోగతి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పురోగతి జగనన్నకు చెబుదాం ఫిర్యాదుల పరిష్కార సరళి అంశాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్లు, సబ్ డివిజన్లు, గ్రామ స్థాయిలో రిజిస్టర్ల ల్యాండ్ మార్పిడి, కొర్లేషన్ స్టేట్మెంట్,రెవెన్యూ రికార్డుల స్వచ్ఛకరణ, ఖచ్చితత్వంతో కూడిన సరిహద్దులను గుర్తిస్తూ వివాదాలు లేని టాంపరింగ్ కు ఆస్కారం లేని విధంగా చర్యలు తీసుకుంటూ హక్కుపత్రాలు పంపిణీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే అనంతరం క్లియర్ టైటిల్స్ భూయజమానులకు అందించాలని ఆదేశించారు. ఇకపై గ్రామ సచివాలయాలలో భూ రిజిస్ట్రేషన్లు నిర్వహించాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ తీరుపై జిల్లాల వారీగా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, సిపిఓ వెంకటేశ్వ ర్లు, నోడల్ అధికారి డిపిఒ కష్ణకుమారి డ్వామా పీడీ ఎస్.మధుసూదన్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'జలజీవన్'ను పరిశీలించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి-అమలాపురం

జలజీవన్ మిషన్ పథకం అమలు తీరును కేంద్ర బందం శనివారం పరిశీలించింది. అల్లవరం మండలంలోని గోడిలంక, తూర్పులంక, రెల్లిగడ్డ, దేవగుప్తం గ్రామాలను బందం సభ్యులు రాజేష్ కుమార్ బన్సాల్, గజానర్ అహ్మద్ పరిశీలించారు. తాగునీటి నాణ్యత, సరఫరా తదితర అంశాలపై ఆరా తీశారు. గ్రామస్తులతో మాట్లాడారు. వారి సమాధా నాలతో సంతప్తి చెందారు. బందం సభ్యుడు అహ్మద్ మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా ఒక్కో మనిషికి రోజుకు 55 లీటర్లు తాగు నీరు అందిస్తున్నామని, దీన్ని 100 లీటర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పథకం ద్వారా ఇంటింటికీ ఇచ్చిన మంచి నీటి కుళాయిలను బందం సభ్యులు పరిశీలించారు. గ్రామాల్లోని సర్పంచులు వారి వారి గ్రామాల్లో బందం సభ్యులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆ గ్రామాలకు సంబంధించిన గ్రామ పెద్దలు, మహిళలు, సర్పంచులు, ఉప సర్పచులు తదిరులు పాల్గొన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి డిఇఇ పార్థసారథి, ఎఇలు స్వామి, చినబాబు, సురేష్ లుపాల్గొన్నారు.



నిపుణుల బృందాన్ని సత్కరిస్తున్న దశ్యం

వాడపల్లికి పోటెత్తిన యాత్రికులు

విఐపిలకే అధికారుల ప్రాధాన్యత



క్యూలో నిరీక్షిస్తున్న యాత్రికులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి యాత్రికులు పోటెత్తారు. కాని స్వామి వారి ఆలయంలో విఐపి లకే ఆలయ అధికారులు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో సాధారణ యాత్రికులు క్యూలైన్లో స్వామివారి దర్శనం కోసం గంటలు తరబడి వేచి ఉండే పరిస్థితి నెలకొంది శనివారం స్వామివారి దర్శనం కోసం క్యూ లైన్ లో నాలుగు గంటల పాటు యాత్రికులు ఉన్నారు. వేకువ జామునే స్వామివారికి సుప్రభాత సేవ అనంతరం దర్శనాలు అనుమతిచ్చారు అప్పటికే వివిధ దూర ప్రాంతాల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం నిండిపోయింది దీంతో క్యూ లైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. దీనికి తోడు ప్రముఖుల తాకిడి ఎక్కువ కావడంతో ఆలయ సిబ్బంది అంత వారి సేవలో నిమగ్నమై ఉంటున్నారు. సాధారణ యాత్రికుల ఇబ్బందులు వీరికి ఏమీ కానరావు. పెరుగుతున్న యాత్రికులకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు ధర్మకర్తమండలి సభ్యులు విఫలమవుతున్నారు ఆదాయాన్ని అనుగుణంగా అభివృద్ధి చేయకపోవడంతో యాత్రికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



ఎర్ర కాలనీలో హౌసింగ్ డే

గృహ నిర్మాణాలను వేగవంతంచేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

జగనన్న ఇళ్ల నిర్మాణాల ప్రగతి, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా శనివారం హౌసింగ్ డేను సంబంధిత అధికారులు స్థానిక ఎర్ర కాలనీలో ర్యాలీ నిర్వహించి, ఇంటి నిర్మాణాలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అన్నారు. కాలనీలో ఇప్పటికే విద్యుత్తు, మంచినీటి సరఫరా వంటి సదుపాయాలను కల్పించామని, రోడ్ల నిర్మాణం జరగాలన్నారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గృహ నిర్మాణాలపై సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జిఎస్.ప్రసాద్, ఎంపిడిఒ కె.జాన్‌లింకన్, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస్, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-ఆలమూరు

మండలంలోని జొన్నాడ 216 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మూలస్థాన అగ్రహారం గ్రామానికి చెందిన పేపకాయల వెంకటేశ్వరరావు(47) బైకుపై శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో జొన్నాడ నుండి మూలస్థానం వెళుతుండగా ఒక కారు బలంగా బైక్‌ను ఢీకొంది. ఈ ఘటనలో వెంకటేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో 108 అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో కారు రహదారి డివైడర్ పైకి దూసుకు వెళ్లడంతో నుజ్జునుజ్జు అయ్యింది. కారులో గోపాలపురానికి చెందిన ఒక వ్యక్తి, ఇద్దరు మహిళలు, ఒక చిన్నారితో పాటు నలుగురు ఉన్నారు. వారంతా ప్రమాదం నుంచి క్షేమంగా బయట పడ్డారు. పరిస్థితి విషమించడంతో వెంకటేశ్వరరావు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. దీనిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.శివ ప్రసాద్ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని నార్కెడిమిల్లి గ్రామం గోదావరి వశిష్ట నదిలో నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా శనివారం ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో హాజరుపరచగా తహశీల్దార్ డివిఎస్.అనిల్ కుమార్ ఒక్కొక్క ట్రాక్టర్ యజమానికి రూ.5 వేల చొప్పున అపరాధ రుసుము విధించారు.

హక్కులపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం



సమావేశంలో మాట్లాడుతున్న జడ్జి బుల్లెమ్మ

స్థానిక పద్మనాభ కాలనీలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు కార్మిక చట్టాలు, బాల కార్మిక వ్యవస్థపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.సరస్వతి ఆదేశాల మేరకు ఎజెఎఫ్‌సిఎం బుల్లెమ్మ ఆధ్వర్యంలో చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, అనర్థాలపై వివరించారు. ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకుండా 18 ఏళ్ల లోపు బాలలందరూ చదువుకోవాలన్నారు, మోటార్ వెహికల్ చట్టాలను వివరించారుర. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదన్నారు.న్యాయవాదులు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేదుల సుబ్రహ్మణ్యం (మణి), న్యాయవాదులు విశాలాక్షి, విజయలక్ష్మి, కందుల వెంకటచలం, సిహెచ్.చిట్టిబాబు, మడికి రాంబాబు, అత్తిలి ప్రభూజీ, సుకురు దుర్గారావు, సత్యవతి, గణేష్, పారా లీగల్ వాలంటీర్లు భళ్లమూడి సూర్యనారాయణమూర్తి, నూతలపాటి అప్పలకొండ, కెవివి.లక్ష్మి, ఎం.భాస్కరరావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త ఇలా.. సాగునీరు పారేదెలా..

ప్రజాశక్తి-తాళ్లరేవు


వంతెన కల్వర్టువద్ద పేరుకుపోయిన చెత్త

ప్రధాన సాగునీటి కాలువలో చెత్త పేరుకు పోతే సాగునీరు పారేదెలా అంటూ రైతాంగం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి కాలువకు నీరు విడుదల చేసి 23 రోజులు గడిచిన నేటికీ నారుమళ్ళ వేయడానికి కూడా పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదు. ధవళేశ్వరం నుంచి వస్తున్న అరకొరా సాగునీరు ఇలా అక్కడక్కడ ప్రధాన కాలువలో పేరుకుపోతున్న చెత్త వల్ల సాగునీటికి అడ్డుకులు ఎదురవుతున్నాయి. తాళ్లరేవు మండలం ఇంజరం, కాజులూరు మండలం కోలంక వంతెన వద్ద ప్రధాన సాగునీటి కాలువలో చెత్త పేరుకుపోవడంతో తాళ్లరేవు మండలానికి వచ్చే సాగునీరు పూర్తిస్థాయిలో కిందికి రావడం లేదు. దీనికి తోడు ఇటీవల అదే ప్రాంతంలో ఉన్న కల్వర్టు పగిలిపోవడం వల్ల నీరు వధాగా పోతోంది. ఇంజరం కోలంక వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో తాత్కాలికంగా కల్వర్టు నిర్మించి సుమారు రెండేళ్ల గడుస్తోంది. ఈ కల్వర్టు వద్ద ప్రతిరోజు చెత్త తీయాల్సిన ఆర్ అండ్ బి శాఖ అధికారులు నిర్లక్ష్యంతో సాగునీరు కోలంక వంతెన వద్ద నిలిచిపోయింది. దీంతో తాళ్లరేవు మండలానికి రావలసిన వందలాది క్యూసెక్కుల నీరు కోలంక వద్ద ఆగిపోవడంతో కోరంగి శివారు భూములకు నేటికీ సాగునీరు రాలేదు. దీంతో రైతాంగం ఆందోళన పడుతున్నారు. నీటిపారుదల శాఖ, ఆర్. అండ్. బి. శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైతాంగం కోరుతున్నారు.


సర్వేతీరును పరిశీలిస్తున్న అధికారులు

జగనన్న సురక్ష సర్టిఫికెట్స్ పరిశీలన

ప్రజాశక్తి -కరప

జగనన్న సురక్ష పథకంలో భాగంగా ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్స్‌ను ఉచితంగా గ్రామ వార్డు సచివాలయంలో ఇస్తామని ఎంపిడిఒ కె.అప్పారావు తెలిపారు. శనివారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గ్రామ సచివాలయంలో ఈ సర్టిఫికెట్లను ప్రజలకు ఒక్క రోజులోనే అప్లికేషన్ పెట్టుకున్న లబ్ధిదారుకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వి.సునీల్ కుమార్, గ్రామ సర్పంచ్ సాగే ఆశాజ్యోతి లోహిదాస్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

నవోదయ పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - యానాం

జవహర్ నవోదయ విద్యాలయలో ఆరో తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్షకోసం అయిదో తరగతి విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఆగస్టు 10లోగా దరఖాస్తు చేయాలని ప్రిన్సిపల్ టివి.ఎస్.ప్రకాశరావు తెలిపారు. https:/// cbseitms.rcil.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆధార్ నంబరు కలదా.. అన్న ప్రశ్నకు లేదని నమోదు చేయాలని ప్రకాశరావు సూచించారు. ఆధార్ సంఖ్య నమోదు చేస్తే పుదుచ్చేరి నవోదయ విద్యాలయంలో చేరడానికి పరీక్ష రాసే అభ్యర్థుల జాబితాలోకి వెళతారన్నారు. తల్లిదండ్రులకు ఎలాంటి సందేహాలున్నా సంప్రదించాలని కోరారు. ప్రవేశ పరీక్ష వచ్చే ఏడాది జనవరి 20న ఉంటుందన్నారు.

26న తాగునీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం


ప్రజా పనుల శాఖకు సంబంధించి టౌన్ వాటర్ వర్క్స్‌లో నిర్వహణ పనులు జరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని అసిస్టెంట్ ఇంజనీరు కాళ్ళ నాగరాజు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 26న సోమవారం సాయంత్రం మెట్టకూరు, గోపాల్ నగర్, అంబేద్కర్ నగర్, కురసం పేట గ్రామాలకు మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఇళ్లు నిర్మించడానికి, కార్లు, రోడ్లు, పశువులు కడగడానికి మంచి నీటిని వాడరాదని కోరారు.

పైపులైను నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం


పైపులైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్

స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్దనున్న మున్సిపల్ వాటర్ వర్క్స్ బూస్టర్ లైను నుంచి మెయిన్ రోడ్డు వరకు రూ.90 లక్షల వ్యయంతో నిర్మించే పైపులైను నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర మాట్లాడుతూ పట్టణ పరిధిలోని పాండవుల మెట్ట, గౌరీ కోనేరు కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులకు గోదావరి మంచి నీటిని సరఫరా చేసే ఈ పైపులైన్ల నిర్మాణంలో గతంలో మండపేట స్వీట్ స్టాల్ సెంటర్ నుంచి హెచ్‌పి గ్యాస్ సెంటర్ వరకు పైపులైన్ నిర్మాణం జరిగిందన్నారు. ఇప్పుడు మిగిలిన 575 మీటర్ల పైపులైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇ ఆదినారాయణ రావు, అగ్రో డైరెక్టర్ సయ్యద్ జానీ, మున్సిపల్ కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, త్సలికి సత్యభాస్కరరావు, పెంటకోట సత్తిబాబు, కొట్టి పవన్ కుమార్, కో-ఆప్షన్ సభ్యులు వాసంశెట్టి గంగ తదితరులు పాల్గొన్నారు.


పరామర్శిస్తున్న బలరామకృష్ణ

త్రిమూర్తులు కుటుంబానికి పలువురి పరామర్శ

ప్రజాశక్తి-రాజానగరం

నరేంద్రపురంలో ఇటీవల భార్యా వియోగంతో బాధ పడుతున్న తణుకు త్రిమూర్తులు, ఆయన కుటుంబాన్ని జనసేన నాయకుడు బత్తుల బలరామకృష్ణ, వెంకటలక్ష్మి శనివారం పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టిప్రోలు సత్తిబాబు, మద్దూరు బాపురాజు, ప్రగడ నాగు, రాంబాబు, అనిల్, బాబూరావు తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

ప్రజాశక్తి -కరప

గురజనాపల్లి హైస్కూల్ లో పనిచేసి, వివిధ పాఠశాలలకు బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘనివారం ఘనంగా వీడ్కోలు సత్కారం నిర్వహించారు. నూతన హెచ్ఎం ఎ.సాయి మోహన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ.శ్రీనివాసరావు, ఎస్ఎంసి ఛైర్మన్ పి.వీరబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సన్మాన గ్రహీతలు బిఆర్‌వి.ప్రసాదరావు రావికంపాడు హైస్కూల్ హెచ్ఎంగా బదిలీ అయ్యారు. మరో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బిఎస్.శ్రీనివాస్ ప్రత్తిపాడు మండలం గజ్జనపూడి హైస్కూల్ హెచ్ఎంగా ప్రమోషన్‌పై, మిగిలిన ఉపాధ్యాయులు జూనియర్ కళాశాల పిజిటీ ఉపాధ్యాయులుగా ఎం.రామ్మోహన్, టి.హనుమంతరావు బదిలీపై వెళ్లారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు, ఉపాధ్యాయులు వివి రమణమూర్తి, టి.వేణుగోపాల్, ఎ.సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సిబ్బంది


రక్షణ గోడ విరిగి ప్రమాదకరంగా ఉన్న రహదారి మలుపు

ప్రమాదకరంగా రహదారి వంతెన

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వాకతిప్ప గ్రామ శివారులో పంట కాలువపై ఉన్న రహదారి వంతెన ప్రమాదకరంగా మారింది. ఎస్.ఆకారంలో ఉన్న ఈ రహదారి మలుపులో వంతెన ఎడమవైపు రక్షణ గోడ కొంత భాగం కూలింది. రహదారి పక్కన ఏర్పడిన గుంతలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు, వాహనదారులు, రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో ఈ వంతెన మలుపు తిరిగే క్రమంలో ఆదమరచి పక్కకు వెళితే లోతైన పంట కాలువలోకి వాహనాలతో సహా చోదకులు పడిపోయే ప్రమాదం ఉంది. ఈ వంతెన మలుపు తిరిగే సమయంలో ఎప్పుడు ఏ ప్రమాదం ఎదురవుతుందోనని తెలియని పరిస్థితి. ఈ వంతెన రహదారిమలుపు మీదుగా వాకతిప్ప నుంచి నాగుల చెరువు కు వెళ్లే గ్రామాలతో పాటు కోరుమిల్లి, మాచర, శ్రీరాంపురం గ్రామాల ప్రజలు వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి ఈ మలుపులో ఉన్న వంతెన రక్షణ గోడ పటిష్టంగా నిర్మించాలని, రహదారి మలుపులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, గ్రామస్తులతో పాటు ప్రయాణికులు, వాహనదారులు, రైతులు, కోరుతున్నారు


కళాశాలలో సర్వే నిర్వహిస్తున్న బృందం

ఒకేషనల్ కళాశాలకు భవనం నిర్మించాలి

ప్రజాశక్తి-కాకినాడ

పిఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, జిల్లా సహాయ కార్యదర్శి దినేష్ కుమార్ మాట్లాడారు. ప్రభుత్వం కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తామని చెప్పినా ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో ఏకైక ఒకేషనల్ జూనియర్ కళాశాలకు భవనం లేకుండా ఒకే భవనంలో రెండు కళాశాల నడుస్తున్నా భవనం నిర్మించకపోవడం దుర్మార్గం అన్నారు. 600 నుండి 800 మంది విద్యార్థులు చదివే ఒకేషనల్ జూనియర్ కళాశాలకు పూర్తిస్థాయిలో భవనం లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని చెప్పారు. తక్షణమే నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు సాహిత్, వాసు, లావణ్య, కప పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం



మెడల్స్ ,ప్రశంసా పత్రాలు ,అందజేసిన ప్రజా ప్రతినిధులు

మాచర ప్లస్ టూ ఉన్నత పాఠశాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు శనివారం మెడల్స్ , ప్రశంసా పత్రాలు అందించారు . జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షల్లో వరుసగా 555, 530, 519 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాల్లో సాధించిన విద్యార్థులు పివి.రాజ్యలక్ష్మి, బి.సుమశ్రీ, కె స్వాతీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాచర, కోరుమిల్లి గ్రామాల సర్పంచ్ లు వాసంశెట్టి సునీత విష్ణుమూర్తి, ఆచంట సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు సుంకర వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోని విద్యాభివద్ధిలో పురోగతి సాధించాలన్నారు. పాఠశాల హెచ్ఎం రమాదేవి మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్మీడియట్ ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో బాలికలకు అడ్మిషన్లు జరుగుతున్నాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాడ్రేవు శ్రీనివాసరావు, నూకపెయ్యి వెంకట్, షిరిడి సాయి, శ్రీనివాసరావు, వీరబాబు, విద్యార్థినులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

కొండబాబు సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్


కొండబాబు చిత్రపటం నివాళులర్పిస్తున్న దృశ్యం

రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కరాటం వెంకట సుబ్బా రావు (కొండబాబు)సేవలు చిరస్మరణీయని పలువురు అన్నారు. శనివారం కొండ బాబు 4వ వర్ధంతిని రెడ్డిపల్లి, అమలాపురం వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల్లో నిర్వహించి ఆయన చిత్ర పటానికి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురికి పండ్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన కుమారులు కరాటం ప్రవీణ్, మనోహర్, వెంకటేశ్వరా కళాశాల అధినేత కరాటం నరసింహరావు, హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.రాయుడు శ్రీ రామ చంద్రమూర్తి, యాలంగి వరప్రసాద్, బండి శ్రీనివాస్,సర్పంచ్ కరాటం ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కేశవరావు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి


ప్రజాశక్తి-పిఠాపురం

యువత మద్యం మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాని ఆర్ఆర్ బిహెచ్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వి.కేశవరావు సూచించారు. శనివారం మద్యం మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా కళాశాలలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలోని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ నేడు ఎక్కువ శాతం యువత వ్యసనపరులుగా మారుతున్నారన్నారు. దీనివల్ల భవిష్యత్ కుటుంబాలు చిన్న బిన్నమవుతున్నాయన్నారు. నేటి కాలంలో జరిగే అన్ని దుర్ఘటనలకు మద్యం, మాదక ద్రవ్యాలు ప్రధాన కారణంగా కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు డాక్టర్ ఎన్.సూర్యనారాయణ, కరణం శ్రీనివాస్, వనపర్తి సూర్యనారాయణ, జనవిజ్ఞాన వేదిక నాయకులు కె.అప్పారావు, ఎన్.గంగ బాబు, పలువురు కాలేజీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-అమలాపురం

. దళితులకు భద్రత కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయ్యిందనిఅమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై అరాచక చర్యలు ఆగాలని అన్నారు. గురువారం రాత్రి గుంటూరుజిల్లా తాడికొండలోని కంతేరులో వైసిపిలోని రెండు వర్గాల మధ్య ఘర్షణలో ఎస్‌సి కాలనీకి చెందిన ముగ్గురు యువకులు గాయాలపలయ్యారని అన్నారు. బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకోవడం పోలీసుల కనీస బాధ్యత కూడా వహించలేదని పేర్కొన్నారు. వారి విధులు కూడా సరిగ్గా నిర్వర్తించకపోవడం సరి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.


నారుమడులు సిద్ధం చేస్తున్న దృశ్యం

తొలకరితో ఉపశమనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

మూడు నెలలుగా వేసవి తాపానికి అల్లాడి పోయిన ప్రజలకు తొలకరి జల్లు లు ఉపశమనం కలిగించాయి. గత రెండు రోజుల నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడి వర్షాలు కురుస్తున్నాయి. తొలకరి వర్షం కురుస్తుండటతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలు ఆకుమడులు సిద్ధం చేసుకునేందుకు ఉపయోగ పడతాయని రైతులు తెలియ చేస్తున్నారు. నైరుతి రుతుపవనాలు విస్తరించి వానలు కురుస్తూ వాతావరణంలో మార్పు చోటు చేసు కోవడంతో ప్రజలు సేద తీరుతున్నారు. మరో నాలు గు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించడం తో వాతావరణం చల్లబడే అవకాశం ఉంది.

పాపారాయుడును పరామర్శించిన ఎంపీ బోస్

ప్రజాశక్తి-మండపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రంపచోడవరం నియోజకవర్గ పరిశీలకులు కర్రీ పాపారాయుడును రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అర్తమూరులో ఆయన స్వగృహంలో శనివారం పరామర్శించారు. పాపారాయుడు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

CHANGE OF NAME

My Old Name is SIDAGAM APPAYAMMA. My New and Changed Name is RAKUMANDA LAKSHMI.

RAKUMANDA LAKSHMI
D.No. 60-7-21/1,
3rd Street, P&T Colony,
Rajahmundry, E.G.Dist.
Cell No. 95154 62871

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో, పిఠాపురం
I.A. 110/2023 in I.P. 8/2018
Between:
మొండు శ్రీరాములు ...పిటీషనరు
మరియు
శీరం లలిత, W/o. సుబ్రహ్మణ్యేశ్వరరావు
డో.నెం. 5-1-8H/1, బైపాస్ రోడ్ దగ్గర,
సీతయ్య గారి తోట, పిఠాపురం & 4 అదర్స్
...రెస్పాండెంట్లు

పై నెంబరు వ్యాజ్యములో శీరం లలిత అను మీరు మొదటి రెస్పాండెంటు అయి ఉన్నారు. పిటీషనరు పై వ్యాజ్యములో మీరు చేసిన అన్యాక్రాంతములను రద్దు చేయవలసినదిగా కోరుచూ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు పిటీషనులో ఎన్నిమార్లు కోర్టు నుండి నోటీసులు పంపించినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోని కారణంగా కోర్టువారి అనుమతిని, ప్రత్యామ్నాయ అమలు పద్ధతిని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియచేయునది ఏమనగా, పై వ్యాజ్యము మీ హాజరు నిమిత్తం ఈ నెల 28-06-2023వ తేదీనకు వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదాకు ఆ రోజు ఉదయం గం. 10-30 ని॥లకు పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో వ్యక్తిగతంగా గానీ, వకీలు గారి ద్వారా గానీ హాజరు అయి ఆక్షేపణలుంటే తెలియచేసుకోవలెను. అట్లు కాని యెడల సదరు వ్యాజ్యం మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియచేయడమైనది.

పడాల రవి, అడ్వకేట్
డో.నెం. 1-5-10, M.R. పేట
పిఠాపురం. పిఠాపురం.
తేది:24-6-2023 సెల్: 98480 11614

దస్తావేజులు పడిపోయినవి

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, లొల్ల గ్రామానికి చెందిన దాట్ల వెంకటసుబ్బమ్మ, భర్త: కృష్ణంరాజు చెందిన దస్తావేజు నెంబర్. 944/1992 నెంబరు గల ఒరిజినల్ దస్తావేజులు తీసుకుని తన కుమారుడు సూర్యనారాయణ రాజు ఆత్రేయపురంలో జిరాక్స్ తీయించుకుని లొల్ల వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. ఎంత వెతికిన కనబడలేదు. కావున నాకు సంబంధించిన ఈ దస్తావేజులు ఎవరికైన దొరికిన యెడల ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

దాట్ల సూర్యనారాయణ రాజు
తండ్రి: కృష్ణంరాజు, లొల్ల గ్రామం,
ఆత్రేయపురం మండలం, అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 63056 80675

ప్రకటన

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, కపిలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామ కాపురస్తులు శీలా రవికుమార్ గారు ఈ ప్రకటన ద్వారా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా..,

నాకు వల్లూరు గ్రామ కాపురస్తులు శీలా రవికుమార్ గారు వగైరాలు నా పేరున ది.08-03-2018వ తేదీన స్థిరాస్థిని రిజిష్టరు క్రయ దస్తావేజు నెం. 697/2018రు రీత్యా పొందియున్నాను. సదరు ఆస్థిని డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కపిలేశ్వరపురం మండలం, వల్లూరు గ్రామ కాపురస్తులు చేబ్రోలు వెంకట సుబ్బారావు ది.15-12-2004వ తేదీన మండపేట పట్టణంలో గల సబ్ రిజిష్టారు వారి ఆఫీసులో దస్తావేజు నెం. 2426/2004గా రిజిష్టరు కాబడిన క్రయ దస్తావేజు రీత్యా పొందియున్నారు. సదరు ది.15-12-2004వ తేదీ దస్తావేజు నెం. 2426/2004గా రిజిష్టరు కాబడిన క్రయ దస్తావేజుని ది.11-04-2023వ తేదీన మండపేట పట్టణంలో గల జిరాక్సు షాపుకి వెళ్ళు చుండగా మార్గం మధ్యలో నేను పోగొట్టుకున్నాను. కావున యావన్మందికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు పై తేదీన గల ఒరిజినల్ క్రయ దస్తావేజు ఎవరికైననూ దొరికన ఎడల మాకు తెలియజేయవలసినదిగా ఇందుములముగా యావన్మందికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

శీలా రవికుమార్
సెల్: 99665 66596

CHANGE OF NAME

My Old Name is BIKKINA GHANA KUSHALIKA. My New and Changed Name is BIKKINA GNANA KUSHALIKA

BIKKINA GNANA KUSHALIKA
D/o. Bikkina Jagadeesh,
D.No.1-168, Santhipuram,
Narayana College Veedhi,
Anaparthi Village & Mandal,
East Godavari District.
Cell No. 99591 66777

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 236/2021
బిట్వీన్:
వనుము వెంకట రామయ్య, తండ్రి: వెంకట రామారావు, డో.నెం. 1-205, రైల్వే గేటు వద్ద, లక్ష్మినరసపురం గ్రామం, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా, పిన్ కోడ్: 533342.
...వాది
మరియు
మామిడి శ్రీనివాస్ @ శ్రీను, తండ్రి: సత్యనారాయణ @ సత్యం, దేవస్థానం కాలనీ, చిన్న పొలమూరు గ్రామం, అనపర్తి మండలం, తూ॥గో॥జిల్లా, పిన్ కోడ్: 533342.
...ప్రతివాది

పై నెంబరు దావా గ్రంధమునకు గాను ప్రతివాది హాజరు నిమిత్తం మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్లు /నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకంగా సదరు కోర్టు సమన్లు /నోటీసులను త్రిప్పి వేయుచున్నారు. కావున ది.11-07-2023 ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి,
అడ్వకేట్, దుప్పలపూడి.
సెల్: 96527 36367

In The Court Of The Hon'ble 4th Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 538/2022
Between:
Bollina Suresh Chowdary ...Plaintiff
AND
Kunchanapalli Bhulakshmi
...Defendant
TO: Kunchanapalli Bhulakshmi, W/o. Polisetti Srinivasa Rao, Teacher, D.No. 3-61, manikyamba Nagar, Muramalla, I.Polavaram Mandal, Mummidivaram.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.24-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుబద్ర ఆర్కేడ్,
భానుగుడి జంక్షన్, కాకినాడ.
సెల్: 98497 15132

In The Court Of The Hon'ble 4th Additional Junior Civil Judge :: Kakinada
O.S.No. 44/2021
Between:
Kotana Satyavathi ...Plaintiff
AND
Aavugoddi Srinivasa Rao
...Defendant
TO: Aavugoddi Srinivasa Rao, S/o. Chinnarao, Aged 50 Years, Police Constable (PC 1150), Karapa Police Station, Karapa, Kakinada.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయు చున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. 27-07-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.సుబ్రహ్మణ్యం
వి.వి.వి.ఎస్.ఎల్.కిరణ్
ఎం.ధనుంజయరావు
అడ్వకేట్స్, సుబద్ర ఆర్కేడ్,
భానుగుడి జంక్షన్, కాకినాడ.
సెల్: 98497 15132